# కిల్ దెమ్.... మిస్టర్ షాడో



MVS PUBLICATIONS

## మధుబాబు

# కిల్ దెమ్... మిస్టర్ షాడో

రచన

మధుబాబు

---

Kinige

© Author
© Madhu Baabu
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# కిల్ దెమ్... మిస్టర్ షాడో

“మిస్టర్ షాడో “

ఖంగు మంటూ వినవచ్చింది ఒక గంభీర కంఠం. పనామా సిగరెట్ వెలిగించుకుంటూ తల ఎత్తాడు షాడో.

అతను కూర్చుని వున్న ఆ గది చాలా పెద్దది . గదినిండా చక్కటి పర్నిచర్ అమర్చబడి వుంది. కిటికీలకు నీలం రంగు తెరలు వ్రేలాడదీయబడి వున్నాయి. గదికి నాలుగు మూలలా నాలుగు టేకు బల్లలున్నాయి వాటిమీద నగిషీలు చెక్కబడిన భారతీయ పింగాణీ పాత్రలలో రంగు రంగుల పూలు పెట్టి వున్నాయి. వాటి సుగంధ సౌరభాలు గదినిండా వ్యాపిస్తున్నాయి.

అంత అందంగా – మనస్సుకు ఉత్తేజాన్ని కలిగించే విధంగా అలంకరించబడి వున్న ఆ గది – పూర్తి అంధకారంలో మునిగి వుంది.

గోడకు ఆనించి వేయబడి వున్న సోఫాలో కూర్చుని వున్నాడు షాడో అతనికి వినిపిస్తున్న కంఠం ...... ఆగదిలో అవతలి వైపునుంచి మాట్లాడుతున్నది. మనిషి మాత్రం కనిపించడంలేదు.

షాడో అంతరంగంలో కులకర్ణిగారు చేసిన హెచ్చరికలు మార్మోగాయి.

“రాజూ! నువ్వు కలుసుకోబోతున్న వ్యక్తి ఎవరో నీకు తెలియవలసిన అవసరంలేదు, ఆయన చెప్పే విషయాలను విని తలవంచుకొని తిరిగిరావటమే నీ కర్తవ్యం” అన్నారు కులకర్ణి.

అప్పుడే..... ఆ మాటలు విన్న మరుక్షణంలోనే షాడో హృదయంలో అనేక మైన అనుమానాలు మొలకలు ఎత్తాయి. అయినా బయట పడకుండా తన అనుమానాలను తనలోనే దాచుకొని........ అక్కడికి వచ్చాడు.

ఢిల్లీ నగరానికి పదిమైళ్ళ దూరంలో వుంది ఆ బంగ్లా, జాగ్వార్ స్పోర్ట్స్ కారును పోర్టికోలో ఆపి, కులకర్ణిగారు చెప్పిన ప్రకారం..... జేబులోవున్న నలుపురంగు జేబు రుమాలును బయటికి కనిపించే విధంగా అమర్చుకొని... బంగ్లాలోకి అడుగు పెట్టాడు.

బంగ్లా చుట్టూ వున్న పూపొదలను చాటు చేసుకొని అనేక జతల కళ్ళు తననే జాగ్రత్తగా గమనిస్తున్నాయని అతనికి అర్దం అయింది. ఆ జేబు రుమాలును బయటికి తీయటం మరో. రెండు క్షణాలు ఆలస్యం అయి వుంటే తను అక్కడికక్కడే హతం అయిపోయే వాడన్న విషయం కూడా బాగానే తెలిసివచ్చింది.

తోటలో కాపలా.... బంగ్లాలో కాపలా.... బంగ్లా చుట్టూ వున్న చెట్లతోపులో కాపలా... ఎక్కడ చూసినా... ఎటు తల తిప్పినా.... ఎవరో ఒకరు తనను అనుక్షణం గమనిస్తూనే వున్నారని తెలిపి షాడో మెడమీది వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి. అంత జాగ్రత్త ఎందుకు? తను కలుసుకోబోయే వ్యక్తి ఎవరు? అందమైన ఆ గదిలోకి అడుగుపెట్టగానే తెల్లటి దుస్తులు ధరించిన ఒక యువకుడు వచ్చి కిటికీలను మూసి, తెరలను దగ్గరగా లాగి వెళ్ళిపోయాడు. గదినిండా గాఢాంధకారం ఆవరించుకుంది.

ఆ అంధకారంలో గదికి ఆవతలి వైపున వున్న తలుపు ఒకటి తెరుచుకుంది. ఎవరో గదిలోకి వచ్చి, ఆ గోడకు సమీపంలో వున్న సోఫాలో కూర్చున్న ఆలికిడి వినవచ్చింది.

అప్రయత్నంగా లేచి అటెంక్షన్‌లో నిలబడ్డాడు షాడో.

అది గనునించి చిన్నగా నవ్వాడు అవతలి వ్యక్తి, "యూకెన్ సిట్ డౌన్ మిస్టర్ షాడో, సిగరెట్ కాల్చుకోదలిస్తే..... నిరభ్యంతరంగా కాల్చుకోవచ్చు" అన్నాడు,

షాడో – తేలికగా నిట్టూర్చి సిగిరెట్ బయటికి తీస్తుండగా మాటలు ప్రారంభించాడు ఆ కనిపించని వ్యక్తి.

"మిస్టర్ షాడో! నిన్ను యిక్కడికి పిలిపించటానికి కారణం తెలుసా?"

"తెలియదు సార్......" ముక్తసరిగా సమాధానం ఇచ్చాడు షాడో.

"ఆల్‌రైట్.... నేను చెప్పే విషయాలను జాగ్రత్తగా విను. అనుమానాలు రేకెత్తిన మరుక్షణం.... నిస్సందేహంగా బహిర్గతం చేయవచ్చు. నేను చెప్పబోయే విషయాలు ఆతి రహస్యమైనవనీ, నీకు తప్ప మరొకరికి తెలియకూడదనీ మరొకసారి చెప్పవలసిన అవసరం లేకపోయినా, ముందుగానే హెచ్చరిస్తున్నాను మిస్టర్ షాడో – ఈ విషయాలమీద మన జాతి సమైక్యత ఆధారపడివుంది. ఆది నుంచి భారతదేశం అనేక రకాల జాతులకూ, అనేక రకాల మతాలకూ ఆటపట్టయి వుంది. ఒక జాతికీ మరొక జాతికీ – ఒక మతానికి వేరొక మతానికి ఎప్పుడూ ఎల్లవేళలా పోరాటాలు జరుగుతూనే వచ్చాయి. ఏ వర్గానికి ఆ వర్గం.....

తమ బాగోగులను గురించే ఆలోచించుకుంది గాని...... తమ అసూయాద్వేషాలు భారతజాతిని నిర్వీర్య పరుస్తున్నాయని గ్రహించలేక పోయాయి."

"దాని ఫలితమే మిస్టర్ షాడో! మన దేశానికి పట్టిన బానిస దశ. ఉత్తర భారతంలోని రాజపుత్రుల రాజకీయ కలహాలను ఆసరా చేసుకొని ముసల్మానులు మనలను ఆక్రమించుకున్నారు. క్రమంగా వారు భారతజాతిలో ఐక్యమైపోయారు. ముసల్మానులకూ, హిందువులకూ జరిగిన మత యుద్ధాలను ఆవకాశంగా తీసుకొని ఈస్టిండియా కంపెనీ మన చేతులకు దాస్యశృంఖలాలను తగిలించింది. తిరిగి మన భారతమాతను ఆ బ్రిటిష్ కబంధహస్తాలనుంచి విడిపించి, కోల్పోయిన స్వేచ్ఛా స్వాతంత్రాలను సముపార్జించుకోవటానికి చాలా కాలం పట్టింది. అసహాయ శూరులు..... అపమిరిత మేథా సంపన్నులు, త్యాగధనులు అయిన మన నాయకులను ఎంతమందినో పణంగా పెట్టవలసి వచ్చింది."

"మిస్టర్ షాడో! స్వాతంత్రం వచ్చింది. భారతజాతీయ పతాకం రెపరెపలాడుతూ స్వేచ్ఛా వాయువుల్లో చిరునాట్యం చేసింది. ఆ సుమనోహర దృశ్యాన్ని తృప్తితీరా చూసుకోకముందే మళ్ళీ మనలో మతకలహాలు ప్రజ్వరిల్లాయి. హిందూ ముస్లిములు.... కలిసి వుండకూడదంటూ ప్రచారం చేసి దారుణమైన కిరాతక చర్యలను జరిపి..... మననుంచి పాకిస్థాన్‌ని విడదీశేదాకా నిద్రపోలేదు కొంతమంది."

"ఆ కడుపు కోతనుకూడా.... మౌనంగా ..... తల వంచుకొని భరించింది మన భరతమాత. మిగిలిన బిడ్డలైనా కలిసి కట్టుగా బ్రతికి జాతికి పేరు తెచ్చిపెడితే చాలని మురిసిపోయింది."

"కాని..... ఏం జరిగింది మిస్టర్ షాడో? స్వాతంత్రం వచ్చి ఇరవై ఆరు సంవత్సరాలు దాటింది, మనం జాతి సమైక్యతను ఎంతవరకు సాదించుకోగలిగాం?" ఆవేశంతో ఆ వ్యక్తి కంఠం కంపించిపోయింది. ఆ కంఠంలో ధ్వనిస్తున్న ఆవేదన షాడో శరీరాన్ని జలదరింపచేసింది.

రెండుక్షణాలు ఆగి తిరిగి మాట్లాడటం ప్రారంభించాడు ఆ వ్యక్తి.

"రోజు రోజుకు జాతి పట్టింపులు, మతాల పట్టింపులు మనలో హెచ్చు అవుతున్నాయి. ప్రపంచంలో ఎవరికీ.... ఏ దేశానికీ లేని సంస్కృతి మనకు వుంది. సగర్వంగా రొమ్ములు విరుచుకొని చాటించెప్పుకోగల చరిత్ర మనది. సరిగ్గా వినియోగించుకోగలిగితే ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి సంపద మన భరత భూమిలో నిక్షిప్తమై వుంది. భారత వీరకుమారుల శౌర్య సాహసాల ముందు మిగిలిన ప్రపంచమంతా తీసి కట్టేనని ఎన్నోసార్లు నిరూపితం అయింది. విజ్ఞాన శాస్త్రంలో మన దేశీయులు ఎవరికీ తీసిపోరని అందరికీ తెలుసు."

"అయినా .... మనలో మనకు యీ వర్గ పోరాటాలు తప్పడంలేదు. ఈ ఒక్క బలహీనతను ఆధారంగా తీసుకొని మన జాతి మొత్తాన్నే దెబ్బ తీయాలని ప్రయత్నిస్తున్నాయి మన శత్రుదేశాలు."

అవతలి వ్యక్తి సంభాషణ అసలు విషయంమీదికి వస్తున్నదని గ్రహించి జాగ్రత్తగా వినసాగాడు షాడో.

"మిస్టర్ షాడో..... స్వాతంత్రం వచ్చిన కొత్తల్లో... మన హైద్రాబాద్ పరిసరాల్లో పెచ్చుమీరిన రజాకార్ల ఘాతుక చర్యలు నీకు తెలిసే వుంటాయి. తిరిగి

యీనాడు అటువంటి విషయ సమస్య ఒకటి మధ్యప్రదేశ్‌లో మనకు ఎదురయింది.”

“ఏమీ తెలియని అమాయకులు మధ్యప్రదేశ్ ఆరణ్యాలలో జీవనం చేసే బైబూ జాతి ప్రజలు, ఆరణ్యాన్ని నమ్ముకొని బ్రతుకుతున్న సాధు జీవనులు. వారికీ మిగిలిన నాగరిక జాతులకూ మధ్య విభేదాలు కల్పించారు కొంత మంది. రగులుతున్న ఆ ఆగ్నిమీద మరికొంతమంది మత కలహాలనే చితుకులను పడవేశారు.”

“మిస్టర్ షాడో..... గత రెండు సంవత్సరాలుగా యీ కలహాలు కొనసాగుతున్నాయి. మన పోలీసు సిబ్బంది స్పెషల్ బ్రాంచి పి.ఐ.డి.లు ఎంతమందో ఎన్నివిధాలుగానో ప్రయత్నించారు. ఆ కలహాలను ఆపడం వారికి చేతకాలేదు. ఆ కలహాలను సృష్టించి ఎగతోస్తున్న వ్యక్తులను కనిపెట్టడంకూడా వారికి అసాధ్యమైపోయింది.”

“ఎప్పుడో సంవత్సరానికి ఒకటి రెండు నేరాలను చూపించే మధ్యప్రదేశ్ నేరాల పట్టి..... ఈ మతకలహాలు ప్రారంభించబడిన నాటినుంచీ యింతవరకూ ఐదువందల మానభంగాలు ఐదువేల కొట్లాటలను చూపిస్తోంది.”

మరొక పనామా సిగిరెట్ వెలిగించాడు షాడో. ఆ లెక్కలు వినగానే అతని గొంతు తడి ఆరిపోయింది.

“చూస్తూ కూర్చుంటే.... యీ మత కలహ దావానలం మిగిలిన ప్రదేశాలకు వ్యాపిస్తుంది. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న విషయ సమస్యలకు

# End of Preview.

# Rest of the book can be read @

# http://kinige.com/kbook.php?id=2216

* * *

**Read other books of Madhu Babu @**

## http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20